ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం। 8 ఆగస్టు। 2025 । పేజీలు 7


## మహిళా డిగ్రీ కాలేజీలో మాక్ పోలింగ్ 6



# రోగులకు మెరుగైన సేవలు

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

గర్గుల్ ఆయుష్మాన్

ఆరోగ్య మందిరం తనిఖీ



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 07. (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలంలోని గర్గుల్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని మౌలిక వసతులను రోగులకు అందుతున్నటువంటి సేవలను గురించి ఆరా తీశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనానికి విద్యుత్ సరఫరా గురించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు అలాగే నీటి వసతి కల్పన గురించి కల్పించుట గురించి కావలసిన ఏర్పాట్లు చేయాలని గ్రామ కార్యదర్శిని మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించినారు రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు..రాత్రి వేళల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన సముదాయ ప్రాంతంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు వారిని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరి కు వచ్చే రోగుల యొక్క ఔట్ పేషంట్ వివరాలు రోజువారీగా నివేదికలు రిజిస్టర్ లో అబ్స్ట్రాక్ట్ రూపంలో వ్రాసి పెట్టాలని సూచించారు..కావలసినటువంటి ఇతర మౌలిక సదుపాయాల గురించి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించినారు..ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. చంద్రశేఖర్, జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి దోమకొండ డాక్టర్ ప్రభ దయా కిరణ్ మరియు మండల వైద్యాధికారి డాక్టర్ జోహార్ ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు రాఖీలు కట్టిన మహిళలు

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 7.(ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాష్ట్రీయ సేవికా సమితి ఆధ్వర్యంలో మహిళలు కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డికి రక్షాబంధన్ సందర్భంగా గురువారం రాఖీలు కట్టారు. కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు కు అన్ని రకాలుగా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. నేను మీ అందరికీ రక్ష , మనందరం నియోజవర్గానికి దేశానికి రక్షా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## వృక్షాబంధన్




లోపలి పేజీల్లో కథనాలు


# గాంధారిలో భూవివాదం

### సితాయిపల్లిలో ఆర్డీవో

గాంధారి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని సితాయిపల్లి గ్రామంలో బుధవారం అటవీ అధికారులు, రైతుల మధ్య జరిగిన భూవివాదంపై గురువారం రోజున ఆర్డీవో పార్థ సింహ రెడ్డి స్పందించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆయన తహసీల్దార్ రేణుక చౌహాన్, అటవీ శాఖ అధికారులతో కలిసి గ్రామానికి చేరుకుని, వివాదాస్పద భూమిని పరిశీలించారు.బుధవారం జరిగిన గొడవ తరువాత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించారు.భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, ఇరువర్గాల వాదనలను విన్న తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.



# దశాబ్దాల భూ పోరాటానికి ఊరట

## కదిలిన రెవెన్యూ యంత్రాంగం



గాంధారి ఆగస్టు 7(ప్రజాజ్యోతి) దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న దళిత, గిరిజనుల భూ సమస్యపై అధికారులు ఎట్టకేలకు స్పందించారు. సీపీఎం చొరవతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం, 15 రోజుల్లోగా వివాదాస్పద భూమిని సర్వే చేసి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో స్థానిక దళిత, గిరిజన కుటుంబాలలో ఆశలు చిగురించాయి.సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతి రామ్ నాయక్ నేతృత్వంలోని బృందం, ఈ తీవ్రమైన భూ సమస్యను జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, ఎల్లారెడ్డి ఆర్డీఓకు విచారణకు ఆదేశించారు. ఆదేశాలు అందుకున్న గంటల వ్యవధిలోనే, గురువారం నాడు ఎల్లారెడ్డి ఆర్డీఓ, తహసీల్దార్ రేణుక చౌహాన్‌తో కూడిన బృందం వివాదాస్పద భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించరు. సంవత్సరాలుగా భూస్వాముల చేతిలో నలిగిపోతున్న తమకు న్యాయం చేసేందుకు అధికారులు నేరుగా తమ వద్దకు రావడం చూసి దళిత, గిరిజనులు భావోద్వేగానికి గురయ్యారు. "ఇలాంటి అధికారులను మేము ఇప్పుడే చూస్తున్నాం. మాకు త్వరలోనే న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగింది," అని వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మోతి రామ్ నాయక్ మాట్లాడుతూ, "అధికారులు స్పందించడం శుభపరిణామం. కానీ కేవలం సర్వేతో సరిపెట్టకుండా, నెల రోజుల్లోగా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. భూస్వాముల పీడ నుండి దళిత, గిరిజనులకు విముక్తి కలిగించి, చట్టపరంగా వారికి దక్కాల్సిన భూములను అప్పగించాలి," అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ప్రకాష్, దేవి సింగ్, చందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ విజయ మహాలక్ష్మి



రాజంపేట ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, ఇంటి పరిసరాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పాత టైర్లు, కొబ్బరి బొండాలను ఇంటి వద్ద వదిలిపెట్టకుండా తొలగించాలని ఆమె సూచించారు. వృద్ధులు, పిల్లలు, గర్భవతులు ఈ కాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, వేడి పదార్థాలను మాత్రమే ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సొంతంగా మందులు వాడకూడదని, వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆమె అన్నారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారని ఆమె వివరించారు.

## ప్రజలకు అవగాహన కల్పించిన ఆరోగ్య సిబ్బంది

రాజంపేట ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని ఎస్ఎస్ తాండాలో గురువారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 200 ఇళ్లను పరిశీలించి జ్వర సర్వే మరియు లార్వా సర్వే చేపట్టారు. శిబిరంలో మొత్తం 40 మందికి రక్తపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఔషధాలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆరోగ్య సిబ్బంది వివరంగా సూచనలు ఇచ్చారు. ప్రజలలో ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పెంపొందించే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పీ అన్నీ మేరీ, ఏఎన్ఎం అలేఖ్య, కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు లలిత, గంగుబాయి, పాల్గొని సేవలు అందించారు.






## పోలీస్ స్టేషన్లో రాఖీ పౌర్ణమి వేడుకలు

భిక్కనూరు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) బిక్కనూరు మండలం పోలీస్ స్టేషన్లో ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. సీఐ సంపత్ కుమార్ ,ఎస్సై ఆంజనేయులకు బ్రహ్మకుమారి జయ, బ్రహ్మకుమారి గంగలత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.అన్న తమ్ముల ఆత్మీయతకు గుర్తుగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకోవడం త్రేతా యుగం నుంచి వస్తున్న గొప్ప పండుగ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ ,డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## చేనేత కార్మికులు ఆర్థికంగా బలోపేతం కావాలి

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 7. (ప్రజాజ్యోతి) చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని దోమకొండ కోట గ్రామ అభివృద్ధి సంస్థ వారు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చేనేత జెండాను ఆవిష్కరించారు. దోమకొండ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ చేనేత ఉత్పత్తులను చేనేత కార్మికులను ప్రశంసిస్తూ మునుముందు ఇదేవిధంగా పురోగతిని సాధిస్తూ మహిళలు జీవనోపాదులను మెరుగుపరుచుకుంటూ ఆర్థిక స్థిరత్వం సాధించాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మికులు రాణించాలని, ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. కులవృత్తులపై ఆధారపడి చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని అన్నారు. చేనేత మహిళా శ్రామికులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ మాజీ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, దోమకొండ చేనేత సొసైటీ అధ్యక్షులు బొమ్మెర లక్ష్మీనారాయణ, మద్దూరి భూపాల్ రెడ్డి, చింతల రాజేష్,బొమ్మెర శ్రీనివాస్,బత్తిని సిద్ధ రాములు, అనంతరెడ్డి, పాలకుర్తి శేఖర్,గంగా జమున, కొండాంజం, సిద్ధారెడ్డి , ట్రస్టు చైర్మన్ బాబ్జి ప్రతినిధులు గణేష్, వినయ్, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ చేనేత పారిశ్రామికులు పాల్గొన్నారు.





## ఇంటింటికి రాఖీ పంపిణీ

ఎల్లారెడ్డి ఆగస్టు- 7(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదనన్న రాఖీ పేరుతో ప్రతి ఇంటికి రాఖీలు పంపిణీ చేస్తున్నట్లు ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా తెలిపారు. ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాలతో మదనన్న రాఖీనీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కురుమ సాయిబాబా మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి మండలంలోని ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క కుటుంబంలోని అక్కాచెల్లెళ్లకు.. అన్నదమ్ములకు మదనన్న రాఖీని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా తరుపున పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రాఖీపూర్ణిమ అందరి కుటుంబాల్లో సుఖ సంతోషాలు వెలుగులు నింపాలి అని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, బంజారా మండల సంఘం అధ్యక్షులు రాములు, ప్రధానకార్యదర్శి సర్దార్ అమృ నాయక్, అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ, యూత్ అధ్యక్షులు సంతోష్,సాయిబాబా గౌడ్, గోవింద్, నాగం శ్రీనివాస్, మైపాల్, సుధాకర్, సల్మాన్, లక్ష్మణ్, సేవ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళా మృతి




బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 7. మృతురాలు పటేల్ నిర్మల భర్త శ్రీనివాస్, 37 సంవత్సరాలు కులం ముదిరాజ్ వృత్తి వ్యవసాయ కూలీ నివాసం చించెల్లి గ్రామం బీర్కూరు మండలం 26 సంవత్సరాల క్రితం పెళ్లి జరిగింది ఇద్దరు కూతుళ్ల సంతానం గత 15 సంవత్సరాల నుండి మనస్పర్థలు కారణంగా భర్త తనతో దూరంగా ఉంటున్నాడు మృతురాలు తన పెద్ద కూతురు పెళ్లి జరిపించింది రెండవ కూతురు పెళ్లి ఎలా చేయాలి అని తరచుగా బాధపడుతూ, మనస్తాపంతో జీవితం మీద విరక్తి చెంది తనకు తానుగా బోర్లాం క్యాంపులోని ముని బస్సు ఉన్న దేవాలయానికి చెందిన రేకుల షెడ్డు కు గల ఇనుప రాడుకు చీర కొంగుతో ఉరివేసుకొని చనిపోయినది మృతురాలి పెద్ద కూతురు మార్చబోయిన సరిత దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ల

## ఫేక్ లింకులతో జాగ్రత్తగా ఉండండి ఎస్.ఐ ఆంజనేయులు

గాంధారి ఆగస్టు 7(ప్రజాజ్యోతి) సైబర్ నేరగాళ్లు 'రాఖీ గిఫ్ట్' పేరుతో లింకులు పంపి ప్రజలను మోసం చేస్తున్నారని గాంధారి ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియాలో వచ్చే అనుమానాస్పద లింకులను అస్సలు తెరవకూడదని ప్రజలకు సూచించారు. మొబైల్ యూజర్లు అప్రమత్తంగా ఉండాలని, మోసాలకు గురి కాకుండా జాగ్రత్త వహించాలని ఆయన కోరారు.





## గణపతి షెడ్డు నిర్మించిన కౌసల్య దేవి ఫౌండేషన్

భిక్కనూరు ఆగస్టు 7( ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల కేంద్రంలోని పాత హరిజనవాడలో కౌసల్యాదేవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జ్ఞాన ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్లో 30 ఫీట్ల గణపతి షెడ్డు నిర్మించడం జరిగింది. దీనికి కాలనీవాసులందరూ జ్ఞాన ప్రకాష్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ...ఇంకెన్నో మంచి కార్యక్రమా లు చేపడుతూ, పదిమందికి ఆదర్శ ప్రాయుడుగా నిలుస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో ఇంటింటికి రాఖీ పంపిణీ



ఎల్లారెడ్డి ఆగష్టు- 7(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదనన్న రాఖీ పేరుతో ప్రతి ఇంటికి రాఖీలు పంపిణీ చేస్తున్నట్లు ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా తెలిపారు. ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాలతో మదనన్న రాఖినీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కురుమ సాయిబాబా మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి మండలంలోని ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క కుటుంబంలోని అక్కాచెల్లెళ్లకు.. అన్నదమ్ములకు మదనన్న రాఖిని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా తరుపున పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రాఖీపూర్ణిమ అందరి కుటుంబాల్లో సుఖ సంతోషాలు వెలుగులు నింపాలి అని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, బంజారా మండల సంఘం అధ్యక్షులు రాములు, ప్రధానకార్యదర్శి సర్దార్ అమృ నాయక్, అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ, యూత్ అధ్యక్షులు సంతోష్,సాయిబాబా గౌడ్, గోవింద్, నాగం శ్రీనివాస్, మైపాల్, సుధాకర్, సల్మాన్, లక్ష్మణ్, సేవ్య తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణపై సమావేశం

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి ఇందల్వాయి డిచ్పల్లి మండలాల మండల విద్యాధికారులు,అంగన్వాడీ టీచర్స్ కు, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సామాన్య శాస్ర ఉపాధ్యాయుల, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల యొక్క అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి వైద్యాధికారిని డాక్టర్ క్రిస్టినా మాట్లాడుతూ నులి పురుగుల నివారణకు భోజనానికి ముందు, మల మూత్ర విసర్జన తర్వాత శుభ్రంగా చేతులు కడుక్కోవాలని చేతులు కడిగే విధానం ను వివరించారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై. శంకర్, డిచ్పల్లి విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి,ఇందల్వాయి విద్యాశాఖ అధికారి శ్రీధర్,ఎం. హెల్.హెచ్.పి లు పాల్గొన్నారు,డిచిపల్లి, ఇందల్వాయి మండలాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



# నూలి పురుగుల నివారణపై అవగాహన ర్యాలీ



ఎడపల్లి ఆగస్టు 7(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం నూలి పురుగుల నివారణ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఎడపల్లిలోని పాత బస్టాండ్ వరకు వైద్యులు, సిబ్బంది, ఆశ వర్కర్లు ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వినీత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పైబడిన వయస్సు నుండి సుమారు 50 సంవత్సరాల లోపు ఉన్న వారు కూడా (ఆల్బా జోన్ ) నూలు పురుగుల నివారణ మాత్రలను తప్పకుండా వేసుకున్నట్లయితే ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆయన అన్నారు. నూలి పురుగుల నివారణ మాత్రాల పంపిణీ కార్యక్రమం ఈనెల 18వ తారీకు వరకు కొనసాగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఒక్కరూ ఈ మాత్రలను వేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద విభాగం వైద్యాధికారి వెంకటేష్, సూపర్వైజర్లు, నాగేందర్, రాజేశ్వర్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎడపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ ర్యాలీ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆశ వర్కర్లు రాజమణి ఏఎన్ఎంలు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాపునగర్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి ఉపాధ్యాయులు,ఆశ వర్కర్లు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# తానాకలాన్ లో టీబీ ముక్త్ భారత్ అభియాన్



ఎడపల్లి ఆగస్టు 7(ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీబీ క్షయ నివారణ కై ప్రజలకు అవగాహన కల్పించడానికి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ దేవి నాగేశ్వరీ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని తానాకలాన్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో గురువారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ క్షయ వ్యాధులు ఉన్నవారు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని లేని యెడల వ్యాధిగ్రస్థుల నుండి కుటుంబ సభ్యులకు గానీ ఇతరులకు గానీ ఈ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని అన్నారు. ఈ వ్యాధులు ఉన్నవారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ వైద్యుల సలహాతో వాటి నివారణ మందులను వాడాలని సూచించారు.అనంతరం గ్రామంలో 60 సంవత్సరాలు పైబడిన వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 103 మంది యొక్క తేమడ నమూనాలను తీసుకొని జిల్లా ఆసుపత్రికి పంపడం జరిగిందని తెలిపారు.అలాగే 10 మందికి చెస్ట్ ఎక్స్రే కొరకు బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దేవేందర్, సీనియర్ టీబీ సూపర్వైజర్ ఏహ్సాన్, ఎమ్మెల్పిహెచ్ శైలజ, ఏ ఎన్ ఎం దేవ కరుణ ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడి జన్మదినం



ఎడపల్లి ఆగస్టు 7(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండల లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించార. ఈ సందర్భంగా ఆయనకు పూలబొక్కెను అందించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జన్మదిన జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని క్లబ్బు ప్రతినిధులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బిల్లా రామ్మోహన్,, లయన్స్ జిల్లా ఆర్గనైజర్ సూర్యనారాయణ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి అధ్యక్షులు పుష్పవతి, ప్రధాన కార్యదర్శి మెర్సీ, కోశాధికారి శంకర్, కదం ప్రకాష్ రావు, శ్రీ వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్, లైన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి మాజీ అధ్యక్షులు నార్ల కాశీనాథ్ గుప్తా. గంగారెడ్డి, మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

---

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ఫిర్యాదుల పరిష్కార వేదిక

### సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎరుకల నారాయణ

ఎడపల్లి ఆగస్టు 7(ప్రజాజ్యోతి) విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక కృషి చేస్తుందని సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎరుకల నారాయణ స్పష్టం చేశారు. గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎరుకల నారాయణ మాట్లాడుతూ, విద్యుత్ సమస్యలకు సంబంధించి ఎలాంటి సమస్య అయిన వినియోగదారులు ఫిర్యాదు చేసిన వెంటనే వారిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వినియోగదారులు రైతులు విద్యుత్ అధికారులకు సేకరించి బిల్లులను సకాలంలో చెల్లించడంతో పాటు బోరు మోటర్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని ఆయన సూచించారు. విద్యుత్ వినియోగదారుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పరిష్కార వేదిక కృషి చేస్తుందని ఈ విషయంలో వినియోగదారులు ఎలాంటి ఆపోహలకు గురికావద్దని ఎరుకల నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ సభ్యులు సలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్, మద్రిపల్లి రాజాగౌడ్, ట్రాన్స్ కో డీఈ ముక్తార్, ఏడీ ప్రభాకర్, ఏఈ కిషోర్ రెడ్డి, లైన్ మెన్ పవన్, జేఎల్ఎం లక్ష్మణ్, విద్యుత్ అధికారులు, వినియోగదారులు, రైతులు పాల్గొన్నారు.





## నూలి పురుగుల నివారణపై అవగాహన సదస్సు

రెంజల్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి): రెంజల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం నూలి పురుగుల నివారణ అవగాహనా సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి డి ఎల్ పి ఓ నాగరాజు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పైబడిన వయస్సు నుండి సుమారు 50 సంవత్సరాల లోపు ఉన్న వారు కూడా (ఆల్బా జోన్ ) నూలు పురుగుల నివారణ మాత్రలను తప్పకుండా వేసుకున్నట్లయితే ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆయన అన్నారు. ఈ పురుగులు మన పొట్టలో ఉండడంతో మనం తినే ఆహార పదార్థాలను నూలిపురుగులే తినేయడం వలన చిన్నారులతోపాటు, యువకులు నీరసంగా ఉంటారని ఆయన అన్నారు. రెంజల్ మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలోని ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు బడి ఈడు పిల్లలకు యువతకు గ్రామస్తులకు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో, ప్రధాన కూడలిలో, జనం ఉన్న బస్టాండ్ ఏరియాలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి ఈ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నూలి పురుగుల నివారణ మాత్రాల పంపిణీ కార్యక్రమం ఈనెల 18వ తారీకు వరకు కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలలో అలాగే ప్రధాన కూడలిలో ఆవాస ప్రాంతాల్లో ఉన్న బాల బాలికలకు యువతకు ఆపై వయసుగల ఉన్నవారికి ఈ మాత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 18వ తారీకు అనంతరం మిగిలిపోయిన వారికి కూడా కవరేజ్ రోజున నూలి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఒక్కరూ ఈ మాత్రలను వేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంఇఓ ఆంజనేయులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ అధికారి వినయ్, ఫిర్దోస్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశవర్కలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



మద్నూర్ ఆగస్టు 7 ప్రజా జ్యోతి బిచ్కుంద సీ ఐ, రవి కుమార్ మద్నూర్ ఎస్సై విజయ్ కొండ ఆధ్వర్యంలో రెండు పేకాట స్థావరాలపై పోలీసుల దాడి..మదన్ హిప్పర్గా లో 20 మంది, 32,600 నగదు, 17 సెల్ ఫోన్లు. పెద్ద శక్కర్గా లో నలుగురు..1400...రెండు ఫోన్లు స్వాధీనం..కేసు నమోదు

## గ్రామస్థులకు అనువైన స్థలంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మించాలి

### ఎంపీడీఓకు వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు

నాగిరెడ్డిపేట్,ఆగష్టు7(ప్రజాజ్యోతి): బెజగం చెరువు తండా గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణంను రెండు గ్రామాలకు అనకూలంగా ఉన్న ప్రదేశంలో నిర్మించాలని గురువారం గ్రామస్థులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రభాకర్ చారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎర్రకుంట తండా,బెజగం చెరువు తండా రెండు గ్రామాలను కలుపుకొని ఉన్న బెజగం చెరువు తండా గ్రామపంచాయితీ నూతన భవన నిర్మాణంను గ్రామంలోని 222 సర్వే నెంబర్ లో నిర్మాణం చేపట్టాలని బెజగం చెరువు తండా కంటే ఎర్రకుంట తండా జనాభా ఎక్కువగా ఉందని అందులో భాగంగా రెండు తాండల ప్రజల సౌకర్యార్థం మేరకు అనువైన ప్రదేశంలో నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.




## ఘనంగా వృక్ష బంధన్ వేడుకలు



గాంధారి ఆగస్టు 7(ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని గురువారం వృక్ష బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీని ముఖ్య ఉద్దేశ్యం జీవకోటి మనుగడకు అత్యంత ఆవశ్యకమైన వృక్షాల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడమే. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పర్యావరణానికి హాని కలిగించని పదార్థాలతో స్వయంగా రాఖీలు తయారు చేశారు. వాటిపై "నేను నీకు రక్షా, నువ్వు నాకు రక్షా, మనం ప్రకృతికి రక్ష" వంటి నినాదాలను రాసి వృక్షాలకు కట్టారు. ఈ సందర్భంగా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ, అడవులు భూమికి ఊపిరితిత్తుల వంటివని, వాటిని కాపాడినప్పుడే జీవరాశులు మనుగడ సాగిస్తాయని చెప్పారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. వృక్ష బంధన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులను, సైన్స్ ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయుడు రాజపండిత్, ఇతర ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేష్, వనజ, శ్రీదేవి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## విశ్వహిందూ, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

రామారెడ్డి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి) విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, మాతృశక్తి, దుర్గా వాహిని రామారెడ్డి ప్రఖండ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రామారెడ్డి గ్రామంలో గల అన్ని పాఠశాలలో జూనియర్ కాలేజీలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ రక్షాబంధన్ దేశాభివృద్ధికి, దేశాన్ని రక్షించడానికి అందరూ కంకణ బద్ధులై ఉండటానికి ప్రతిజ్ఞ చేయించి దేశం కోసం నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష మనం ఇద్దరం కలిసి దేశానికి, ధర్మానికి రక్షా అని ప్రతిజ్ఞ చేయించి రక్షలు కట్టడం జరిగింది. ఇందులో కామారెడ్డి జిల్లా విశ్వహిందూ పరిషత్ సహ కార్యదర్శి దండబోయిన గంగాధర్ (ధరీ), కామారెడ్డి జిల్లా బజరంగ్ దళ్ సహ్ సంయోజక్ కడెం సాయి కుమార్,కామారెడ్డి జిల్లా దుర్గా వాహిని సంయోజిక మట్టే భవాని,రామారెడ్డి ప్రఖండ విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షురాలు సుప్పని పుష్పలత , రామారెడ్డి ప్రఖండ విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి కోటూరి విజయకుమార్, రామారెడ్డి గ్రామ సురక్ష ప్రముక్ గాండ్ల నిశాంత్, దుర్గా వాహిని గ్రామ సంయోజక స్పందన, బజరంగ్దళ్ కార్యకర్తలు లింగాల నిఖిల్, గొల్లపల్లి నిశాంత్, గొల్లపల్లి నిక్షిత్, సంగేపుశేఖర్, వడ్ల అభిరామ్, లింగాల వినయ్, లింగాల అవినాష్, లింగాల నిఖిల్, లింగాల శివ, కామారెడ్డి రాజేష్, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గిద్ద ప్రభుత్వ పాఠశాలలో రక్షాబంధన్

రామారెడ్డి ఆగస్టు (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలంలోని గిద్ద గ్రామంలో గురువారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కన్నయ్య మాట్లాడుతూ అన్నా చెల్లెలు యొక్క అనుబంధాన్ని తెలియజేస్తూ రక్షాబంధన్ కార్యక్రమం ప్రాముఖ్యత సంతరించుకుందని అనైతిగా వస్తున్న వివిధ రకాల కథల సారాంశం నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనం ఇద్దరం దేశానికి రక్ష అనే వివరణతో పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లలు, మాణిక్యం, రాజేశ్వర్, మహేష్, స్వప్నప్రియ, కైలాష్, ఖాసీం, పి ఈ టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్.ఆర్ స్కూల్ లో రాఖీ పండుగ




పాల్వంచ ఆగస్టు 7. (ప్రజాజ్యోతి) పాల్వంచ మండల కేంద్రంలోని ఆర్.ఆర్ స్కూల్ లో ఆకట్టుకున్న రాఖీ వేడుకలు.టీచర్ల సహకారంతో.చిన్నారులు స్పెషల్ రాఖీని తయారు చేశారు. స్కూల్ లోని విద్యార్థులు రాఖీ కట్టుకొని చెల్లికి అన్నరక్ష. అన్నకు చెల్లి రక్ష.. మనమందరము కలిసి దేశానికి రక్షా... అంటూ వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులు ఒకరికొకరు రాఖీలు కడుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ టి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తరతరాలుగా పండగలు మన జరుపుకుంటూ దాంట్లో భాగంగానే ఈ రాఖీ పండుగను మా స్కూల్లో ఘనంగా జరుపుకోవడం జరిగిందని రాఖీ పండుగ ముఖ్య ఉద్దేశం అన్న చెల్లెలమధ్య ఆత్మీయ అనురాగాలు కలగలిపి ఈ రాఖీ పండుగ జరుపుకోవడం జరుగుతుందని మా పాఠశాలలో ప్రతి పండుగను జరుపుకోవడం జరుగుతుందని దానికి సంబంధించిన విశిష్టతను పిల్లలకు వివరించడం జరుగుతుందని ప్రిన్సిపల్ టి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు లక్ష్మరాజ%శీ%, రామ్ రెడ్డి, రామచంద్రం, రాణి, శ్రీనివాస్, విజయ, రాణి, మౌనిక,మానస,గోపు రాజు, రేఖ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

రామారెడ్డి ఆగస్టు 07(ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో గురువారం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్,నూతన రేషన్ కార్డుల పంపిణీ స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ప్రవీణ్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఎండి రావు ఫ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పశుపతి, లక్ష్మా గౌడ్,పిప్పరి గణేష్, నామాల రవి, మండల సీనియర్ నాయకులు బండి ప్రవీణ్, కురుమ సాయిలు, లక్కాకుల శేఖర్,

## కస్తూరిబా పాఠశాల పర్యవేక్షణ ..

రామారెడ్డి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో గల కస్తూరిబా పాఠశాలలో వైద్యఅధికారి డా. సురేష్ ఆకస్మిక తనికి చేసి అక్కడ అనారోగ్యంతో ఉన్న పిల్లలను పరీక్షించి పాఠశాల పరిధిలో గల శానిటేషన్, డ్రై అండ్ విట్, రేషన్ సరుకును పరిశీలించారు. పాఠశాల సిబ్బందికి తగు జాగ్రతలు తీసుకోవాలని చూచించారు. ఈ కార్యాక్రమంలో సూపర్ వైసార్ జానకమ్మ,ఆశ మంజుల, కస్తూర్బా పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బహుజనుల ఆరాధ్య దైవం పండుగ సాయన్న

**ఆగష్టు 8 జయంతి సందర్భంగా...**

**డా.పోలం సైదులు,ఎం ఏ,బిఈడి,పీహెచ్డీ**



రామారెడ్డి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి) ప్రముఖ వాయిద్య కళాకారుడు దర్శనం మొగిలయ్య గారికి పద్మశ్రీ అవార్డు తెచ్చిపెట్టిన కిన్నెరతో ఆలపించే ఏకైక గానం పండుగసాయన్న చరిత్ర మాత్రమే.ప్రజలు సైతం మరీ అడిగి పాడించుకుంటున్నారంటనే అర్ధమవుతుంది అందులోనిగొప్పతనం.ఎవరో మహానుభావులన్నట్లు "సింహాలు చరిత్ర రాసుకోకుంటే, వేటకుక్కలు రాసిందే చరిత్ర అవుతుందన్నట్లు "గత 165 సంవత్సరాలుగా బహుజనుల ఆరాధ్యదైవంలా పేరొంది,

ప్రతి ఏటా మొహరం రోజుల్లో (08 ఆగష్టు, 1860) జయంతి సందర్భంగా ప్రజలతో పూజలందుకుంటున్న మహావీరుడు చరిత్ర ఎక్కడుంది ? కావాలనే కనుమరుగు చేశారా? ఇంత సాంకేతిక పరిజ్ఞానం అమల్లోకి వచ్చి,ఎందరో మేధావులు,కవులు,రచయితలున్న కూడా ఆ చరిత్రను వెలుగులోకి తెచ్చి,ప్రజల ముంగిట్లోకి తేలేకపోవడానికి ఏమైనా కారణాలున్నాయా? అని అనుమానం కలుగకమానని పరిస్థితి.ఒక వ్యక్తి నిస్వార్ధంగా,నిష్పక్షపాతంగా ప్రజల పాలిట ఆరాధ్యదైవంలా మారి,సమస్యల్లో ఉన్న వారికి చేయూతనిస్తే "గోరంతను కొండంతచేసి ప్రజలముందు ఉంచే తరుణం"లో ఉన్నాము.కానీ శతాబ్దంన్నర కాలంక్రిందట తెలంగాణను పాలించే నిజాంకాలంలో,అప్పట్లో వారి పరిపాలనలో భాగంగా,రజాకార్లు,భూస్వాములు,పెత్తందార్ల చేతుల్లో సామాన్య ప్రజలు అష్టకష్టాలు పడుతున్న సందర్భంలో,వారికి ఎదురుతిరిగి,ఒక్కడితో ప్రారంభించి,తనకంటూ ఒక సైన్యాన్ని ఏర్పరచుకొని పాలకుల గుండెల్లోనిద్రించి,సామాన్య,పేద,బహుజనుల పాలిట దేవుడిలా మారి,ఎందరికో మార్గనిర్దేశకులయ్యి,రాబోయేతరాల ఉజ్వల భవిష్యత్తుకై పోరాట బాటలువేసి,ఆ ప్రజల కోసమే తన ప్రాణాలను త్యాగంచేసిన ఆ మహావీరుడి చరిత్రను ఎందుకు కనుమరుగు చేస్తున్నారో అర్థంకాని పరిస్థితి.రాజ్యం ఆ మహావీరుడు చరిత్ర పుటల్లోకి ఎక్కనీయకుండా ఎంతఅడ్డుపడినా,సంచార జాతులు,బడుగు,బలహీన వర్గాల ప్రజల మరియు బహుజనుల మదిలో శాశ్వతంగామెదులుతూ,కంఠంద్వారా తరాలు మారినా కథలరూపంలో ప్రజలకు అందుబాటులో ఉన్నదంటే ఆమహావీరుడు త్యాగం,గొప్పతనం ఏంటో తెలియకనే తెలుస్తుంది.

ఆ మహానుభావుడి చరిత్రను ప్రచారంలోకి తేకపోవడానికి రెండు విషయాలు చర్చకుతావు నిస్తున్నాయి.అవి ఒకటి ఆనాడు రాజ్యానికి ఎదురుతిరిగి పేద ప్రజలకోసం అహర్నిశలు తాపత్రయపడుతూ,శాశ్వతంగా వారిమదిలో స్థావరాన్ని ఏర్పరచుకొని,

ఒక మార్గదర్శకుడుగా మారి,కోటలకే బుగులు పుట్టించే విధంగా,తన కార్యాచరణ రూపొందించుకుని,ప్రణాళికయుతంగా అమలు పరుస్తూ,ప్రజలపాలిట ఓ దైవంలా కొనసాగుతుంటే, రాబోయే ముప్పును ముందుగానే పసిగట్టి, అంతమొందించడానికి ప్రణాళికలు రచించి, అమలుపరుస్తూ,మరెవ్వరు ఆ విధంగా ఆలోచించకుండా ఉండటానికి అసలైన చరిత్రను కనుమరుగు చేస్తూ,ఒక బందిపోటు,గజదొంగగా చిత్రీకరించి, ఆనవాలు లేకుండా చేశారనడానికి కారణాలు కనిపించిన,ప్రజల మనసులో నిగూఢమై, తరాలుమారిన ఆయన గొప్పతనం ఇంకా సజీవంగా ఉన్నదంటే,

అలాంటి చరిత్ర కలిగిన ఆ మహావీరుడిని ఆదర్శంగా తీసుకొని ప్రజలు చైతన్యమయ్యి సామాజిక న్యాయం కోసం అగ్రవర్ణపాలకులపై పోరాటాలు కొనసాగిస్తారనే భయం కావచ్చు.అలాగే రెండవకారణం పండుగసాయన్న ముదిరాజ్ కులానికి చెందినవాడు కావడం,బహుజనుల అండదండలు కొనసాగడం,జనాభా ప్రాతిపదికన అత్యధిక జనాభాతో ఉన్న ముదిరాజులు, దళిత,బహుజనుల అండదండలతో రాజ్యాన్నీ ఏలే సౌకర్యాలుండటం, అసలైన రాజ్యాలు ఏలిన రాజులుగా ముదిరాజులు చరిత్ర కలిగి ఉండటంతో, ఆ దిశగా అడుగులుపడి, ఆధిపత్య కులాలపాలిట పెనుశాపంగా మారుతుందనేభయంతోనే అటు ముదిరాజుల చరిత్రను,ఇటు ఆ కులానికి చెందినగొప్పవీరులచరిత్రను కనుమరుగు చేయడానికి ఈ

ప్రజాస్వామిక విధానంలో కావాలనే ప్రయత్నాలు జరిగాయనే అనుమానం తలెత్తకమానని పరిస్థితి నెలకొందనడంలో ఎలాంటి అవాస్తవం లేదు.

ఒక్కసారిగాసంచారజాతుల కంఠంలో నిగూఢమైన చరిత్రను పరిశీలిస్తే పాలమూరు ముద్దుబిడ్డ, బహుజనుల సింహ స్వప్నం ,నిమ్నకులాలు,పేదప్రజల పాలిట ఆరాధదైవంలా పేరుగాంచిన పండుగ సాయన్న 1860 – 1890 కాలానికిచెందినవాడు.మహబూబ్ నగర్ కు సమీపంలోనున్న నవాబుపేటమండలం,మెరుగోనిపల్లి గ్రామంలో తల్లి సాయమ్మ ,తండ్రి అనంతయ్యకు జన్మించారు.సోదరుడు లక్ష్మయ్య ఉన్నారు.తండ్రి వృత్తిరీత్యా ముదిరాజ్ వంశీయులు కావడంతో చేపలు పడుతూ జీవనం కొనసాగించేవారు.సాయన్నకు చిన్నతనం నుండియే గ్రామీణ క్రీడలపట్ల మక్కువ ఎక్కువని తెలుస్తుంది.20 కిలోలరాయిని అవలీలగా ఒంటిచేత్తో పైకిఎత్తగలిగే సామర్థ్యం,5 యాటపిల్లలను అమాంతంగా ఎత్తుకోని గుట్టపైకి తీసుకెళ్ళే బలశాలి,పెద్దపులితో ఒంటరిపోరుచేసి మరుగున పెట్టించిన ధీరశాలి అని తెలుస్తుంది.ఆరోజుల్లో ప్రజాస్వామిక పాలనకు



అవకాశంలేదు.నిజాం పాలకుల చేతుల్లో సంస్థానాల ఆధారంగా పాలనగావించబడుతున్న తరుణం.ఆ కాలంలో రజాకార్లు,భూస్వాములు,పెత్తందార్లఅరాచకాలు,ఆగడాలకు అంతేలేని సంధర్భం.అంతా గడీల ముసుగులోపాలనగావించబడేది.న్యాయాలకు తావేలేనిసంధర్భం.ఆపాలనలో పేదలు,నిమ్న కులస్తులు,ప్రజలు ఎలాంటి అవస్థలు పడ్డారో "వ్రాస్తే రామాయణమంతా – చెబుతేమహాభారతమంతా" ఉంటుంది.పండుగ సాయన్న తండ్రి అనంతయ్య దొరల వద్ద కొంతభూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేయడానికిపూనుకొని,భూమిలో నీటికోసం బావిహొోవ్వడంతో పుష్కలమైన జలం లభించింది.దానితో మంచి దిగుబడినిచ్చే పంట పండుతుండటంతో వాటిపై దొరలకన్నుపడి, కాజేయాలనేహొపంతో,అనుమతులు లేకుండా బావి త్రవ్వడానేనిందమోపి,ఇతర రకరకాల నేరాలను అంటగట్టి,బంధించి చింతబర్రెలతో చితకబాదినట్లు కథ ద్వారా తెలుస్తుంది.ఇంకా ఇదే సందర్భంలో సాయన్న చిన్నమ్మ పై సైతం అత్యాచారం జరగడం,వీటన్నింటినీ గమనించి,పరిశీలించిన సాయన్నకు పోరాటానికి ఉసిగొల్పాయనిహొెలియకనే తెలుస్తోంది.

ఇంకేముంది తక్షణమే కర్రసాము,కత్తిసాము,గుర్రపుస్వారీ పలురకాల విద్యలను నేర్చుకుని,తన మిత్రులతో కలిసి ఒక సైన్యం ఏర్పరచుకొని,

నిజాం పెత్తందార్లకు ఎదురుతిరిగి,సాయుధ పోరాటానికి సిద్ధమై,

ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజలకు బుక్కెడు అన్నం పెట్టడానికి భూస్వాముల గోదాములపై దాడిచేసి దాన్ని తీసుకెళ్లి పేదల ఆకలితీర్చి,పేదల పాలిట పెన్నిధిగా మారారు. ఇదొక్కటే తన లక్ష్యం కాదు.మొదటగా పట్టెడన్నం పెట్టడమే ఆనాటి విప్లవం.కానీ క్రమంగా పరిణితి చెందుతూ అనగారిన బహుజన ప్రజలకు చదువుకోవాలని పిలుపునిస్తూ,చైతన్యపరుస్తూ ముందుకెళ్లారు.అలాగే కులనిర్మూలనకు పూనుకొని అన్నదానాలు, సహపంక్తి భోజనాలు పెట్టడంతోపాటు,పేదరిక కారణంతో పెళ్లిళ్లు చేయలేని వారికి నూతన వస్త్రాలు,తాళిబొట్టు,మెట్టెలు దానం చేస్తూ, ప్రజలకు ఎల్లమ్మ ,మైసమ్మలాంటి గుడులు కట్టిస్తూ గొప్ప మానవతావాదిగా పేరుగాంచారు.కాలక్రమేణా పరిణామక్రమంలో భాగంగా తనదళాన్ని పునరుద్ధరించు కుంటూ ఎప్పటికప్పుడు తమ శిక్షణలో మెరుగులు దిద్దుకుంటూ,తుపాకీ పేల్చడం నేర్చుకుంటూ, పలురకాల ఆయుధాలను సేకరించడం జరిగింది. ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూస్తూ,పరిశీలిస్తూ జీర్ణించుకోలేక భూస్వాములు కరణం పటేల్,నాగిరెడ్డి దొర,ఖాన్సాబ్ లు సాయన్ననుఅంతమొందించడానికి ప్రణాళికలు రచించి,నిజాంపై ఒత్తిడితెచ్చి,ప్రణాళికాయుతంగా స్నేహితులతో పథకం వేస్తూ,రాంపూర్ కు చెందిన పెత్తందార్లు, తెలుగు నరసమ్మ ఇంటికొచ్చి బెదిరించి,

సాయన్న వివరాలు సేకరించి,ఆరుగురు స్నేహితులతో కలిసి పార్టీచేసుకుంటున్న సాయన్నపై 60 మందిగల నిజాం సైన్యంతో ముట్టడించి,తప్పుడు కేసులు బనాయించి,అరెస్ట్ చేసి, జైల్లో పెట్టించడం జరిగింది. ఇంకేముంది ప్రజల్లో ఒకింత ఆగ్రహం మొదలైహొయన్ననుహొడుదల చేయాలనేహనినాదంతో ఆ ఊరి సత్తూరిరాములు గౌడ్,పరహా తుల్లా,బేగ్ సాబ్,రుక్మారెడ్డి,రాఘవులు అనే పెద్దమనుషులతో కలిసి,వనపర్తి మహారాణి అయినటువంటి శంకరమ్మపై ఒత్తిడి తేవడంతో,మొదటినుంచి గమనిస్తున్న రాణి,ప్రజల ఆదరాభిమానాలు పొందిన సాయన్న విడుదలకై నిజాం రాజు మీర్ మహమూద్ అలీని కలిసి విజ్ఞప్తి చేయడంతో,పదివేల రూపాయల జమానత్ కట్టాలని ఆదేశిస్తూ, " మార్ మత్.చోడో " (చంపకండి. వదిలేయండి) అనే హుకుం జారీచేశారు.ఆడబ్బును రాణిగారే కట్టి,విడిపించడానికి పూనుకోని నలుగురు పెద్దమనుషులతో శంకరమ్మ పాలమూరుకు చేరుకోగానే ప్రజలు వారికి పూలతో బ్రహ్మరథం పట్టారంటే ప్రజల మనసుల్లో సాయన్న ఎలా కీర్తించబడుతున్నారో అర్థంగాక మానదు.కానీ అనతికాలంలో ఎస్పీ తో జంగ్ జలాలా[illegible]న్,మోహితి మిన్ సాబ్ భూస్వాముల మద్దతుతో పథకం ప్రకారం "మార్ .మత్ చోడ్ "(చంపేయండి. వదలకండి ) ఒక్క ముగింపు చుక్కని అటుఇటు చిత్రీకరించి మరణశిక్షవిధించి,తలనరికి మొండెం ఒకదగ్గర,తల ఒకదగ్గర విసిరేశారని తెలుస్తుంది.వెంటనే ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకోని వందలసంఖ్యలో ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడించి దాడిచేయగా అదిచూసిన ఎస్పీ అక్కడికక్కడే గుండెపోటుతో మరణించడం,సాయన్న మరణాన్ని సంతోషంతో ప్రభుత్వ వసతిగృహంలో దావత్ చేసుకుంటున్న నాగిరెడ్డి,వెంకట్రావు,పెద్దిరెడ్డి,రాంరెడ్డి తదితర భూస్వాముల జాడను తెలుసుకున్న ప్రజానీకం చుట్టుముట్టి తగల బెట్టడంతో వారు ఆమంటల్లోనే మాడిమసైపోయినట్లు సంచార జాతులు చెప్పే కథలద్వారా తెలుస్తుంది. ఇంతటి గణనీయమైన చరిత్ర కలిగిన పండుగ సాయన్న గురించి అధ్యయనంచేసి,కనుమరుగైన చరిత్రను వెలుగులోకి తెచ్చి ప్రజల ముంగిట్లో ఉంచి, జయంతి,వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైననే ఉన్నది. ఏదిఏమైనా బహుజనులు ఇలాంటి వీరుల చరిత్రను సజీవంగా ఉంచుతూ, అందరికీ తెలుసేవిధంగా కార్యక్రమాలకు పూనుకోవాలని ఆశిద్దాం.

# సంతకాలు ఫోర్జరీ చేసి తప్పు దోవ పట్టించాలని ప్రయత్నించిన కమ్మరి రాజు, రఘుపతి



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 7 కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలో గురువారం రోజు బీబీపేట గ్రామానికి చెందిన వడ్ల రాములు, వడ్ల వెంకటస్వామి, అన్న తమ్ముళ్ల ఉమ్మడి ఆస్తి అయినటువంటి ఇల్లు తండ్రికి పెద్ద కుమారుడైనటువంటి వడ్ల రాములు పేరిట ఉన్నందున రాములు మరణానంతరం రాములు భార్య వడ్ల జగదాంబ పేరున గ్రామపంచాయతీలో మోటివేషన్ అయి ఉన్నదానిని కొన్ని సంవత్సరాల తర్వాత తమ్ముడైనటువంటి వెంకటస్వామి మరణించడంతో ఇల్లు సగభాగం వెంకట స్వామి పెద్ద కుమారుడైనటువంటి వడ్ల చంద్రం కు రావలసిన భాగాన్ని జగదాంబ వారికి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చేటప్పుడు జగదాంబ రెండో కూతురు సుమలత కుమారుడు ముత్యంపేట గ్రామానికి చెందిన వ్యక్తి కమ్మరి రాజు జగదాంబ దగ్గర గ్యాస్ సబ్సిడీ కొరకు సంతకం పెట్టుమని జగదాంబ వేలు ముద్ర వేయించుకొని దోమకొండ గ్రామానికి చెందిన పెద్ద కుమార్తె సంతకము మరియు చిన్న కుమార్తె కళావతి సంతకాలను ఫోర్జరీ చేసి ఆస్తిని తప్పుదోవ పట్టించాలనే ప్రయత్నంలో జిల్లా కలెక్టర్ కు సెక్రటరీ పై ఫిర్యాదు చేయడంతో జిల్లా డిఎల్పిఓ స్వయంగా బీబీపేట గ్రామ పంచాయతీకి వచ్చి ఇంటి అసలు ఓనర్ వడ్ల జగదాంబ ను మరియు మిగతా ఇద్దరు పెద్ద కూతురు చిన్న కూతురు చిన్నల్లుడు బ్రహ్మం లను పిలిచి వారికి సంబంధించిన ఆస్తిని మాత్రమే వారికి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చావా లేదా మీ ఆస్తినేమైనా వాళ్లకు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చావా అని జగదాంబ ను అడగడంతో మా మరిది అయిన వెంకటస్వామి కి సంబంధించిన సగభాగం ఇంటిని వారిది వారి పేరిట నా ఇష్టపూర్వకంగా రిజిస్ట్రేషన్ ఇచ్చాను మిగతా సగభాగము నా ఇల్లు నాకు కుమారులు లేనందున నా కూతుర్లకు ఇయ్యాలని అనిపిస్తే ఇస్తా అని డి ఎల్ పి ఓ ముందు వాంగ్మూలం ఇవ్వడం జరిగింది. ఈ కమ్మరి రాజు తమ్ముడు రఘుపతి కి ముత్యంపేటలో మీసేవతో సంబంధం ఉండడం వల్ల దొంగ సర్టిఫికెట్లు తయారు చేస్తూ సంతకాలను ఫోర్జరీ చేస్తూ ఆస్తులను తప్పు త్రోవ పట్టిస్తు అధికారుల అమూల్య సమయాన్ని వృధా చేస్తున్నటువంటి వీరిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు వారి కుల పెద్దలు మరియు గ్రామ పెద్దలు అధికారులను కోరడం జరిగింది.





## మహిళా డిగ్రీ కళాశాలలో
# విద్యార్థుల ఎన్నికలు

సదాశివనగర్ ఆగస్టు 7 (ప్రజాజ్యోతి) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్) నందు స్టూడెంట్స్ కౌన్సిల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించారు. ఉత్సాహభరితంగా, ప్రజాస్వామ్య పద్ధతి లో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో వివిధ పదవులైన కాలేజీ కెప్టెన్, వైస్ కెప్టెన్, సెక్రటరీలు, హౌస్ కెప్టెన్, క్లాస్ కెప్టెన్, కి పోటీ చేశారు. గెలుపొందిన విద్యార్థులు, ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు, మిగతా విద్యార్థులందరి సమక్షం లో బాధ్యతాయుతంగా తమ విధులను సక్రమంగా నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. కళాశాల కెప్టెన్ గా నిషిత, వైస్ కెప్టెన్ గా శ్వేత, సెక్రటరీ గా సాయి దీపిక ఎన్నికయ్యారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి గెలుపొందిన విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య భావాలు, బాధ్యతాయుత వైఖరి కల్గి, నడుచుకోవాలని సూచించారు. ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన అధ్యాపకులను అభినందించారు.

# రేషన్ డీలర్ మృతి



రామారెడ్డి ఆగస్టు 07 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన సీనియర్ రేషన్ డీలర్ పడిగల దత్తు గురువారం గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. గత 30 ఏళ్లుగా రామారెడ్డి గ్రామంలో రేషన్ డీలర్ గా పని చేస్తూ ప్రజల మన్ననలను పొందిన దత్తు అకాల మరణం వలన ప్రజలు సంతాపం తెలిపారు.రేషన్ డీలర్ ల జిల్లా అధ్యక్షుడు నాగం సురేందర్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మాక్ పోలింగ్ పైన అవగాహన

సిరికొండ ఆగస్ట్ 7( ప్రజా జ్యోతి) సిరికొండ మండలం తాళ్లరామడుగు ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముందుగా విద్యార్థులు తమ తమ మేనిఫెస్టోలను చదివి ఇతర విద్యార్థులకు వినిపించారు. తాము గెలిచినట్లయితే పాఠశాల అభివృద్ధికి, సహచర విద్యార్థుల కోసం చేపట్టే కార్యక్రమాలను వివరించారు.తమ గుర్తులతో ఓటు వేయమని వారిని కోరారు.విద్యార్థులు ఓటర్ స్లిప్పులతో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. అయితే, కొందరు విద్యార్థులు రెండుసార్లు ఓటు వేయడానికి ప్రయత్నించడంతో కొద్దిసేపు ఉద్రిక్తత ఏర్పడింది. పాఠశాల హెడ్ మాస్టర్ జ్యోతి రాణి చొరవతో పరిస్థితిని అదుపులోకి తెచ్చి ఎన్నికలను ప్రశాంతంగా ముగింపుకు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు ఎన్నికల విధానంపై అవగాహన కల్పించడమే మా లక్ష్యం. ఓటు హక్కు విలువను తెలుసుకోవడమే ఈ మాక్ పోలింగ్ ఉద్దేశం అని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, భూపాల్ సింగ్, జ్యోతి, సంజీవ్ కుమార్, ప్రతినిష తదితరులు, అలాగే బరిలో నిలిచిన విద్యార్థులు మేఘన, బృంద, సంజనా, రాహత్ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ వేడుకకు హాజరై పిల్లల ఉత్సాహాన్ని పెంచారు.




## ఘనంగా తల్లిపాల వారోత్సవం

గాంధారి ఆగష్టు 7(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని తిప్పారం తాండ గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో గురువారం నాడు "తల్లిపాల వారోత్సవం" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్ శారద మాట్లాడుతూ, పుట్టినప్పటి నుండి మొదటి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆమె చెప్పారు. శిశువు ఆరోగ్యంగా, సంపూర్ణంగా ఎదగడానికి తల్లిపాలు అమృతంలా పనిచేస్తాయని ఆమె పేర్కొన్నారు. ఆరు నెలల తర్వాత, తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం కూడా అందించాలని సూచించారు.తల్లిపాలు శిశువులో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. చనుబాలు ఇవ్వడం వల్ల తల్లి మరియు బిడ్డ మధ్య అనుబంధం బలపడుతుంది. శిశువు పెరుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు తల్లిపాలలో లభిస్తాయి.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సింధు, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ బిషన్ నాయక్, తల్లులు, గ్రామస్తులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



## నౌసిరం తండాలో ఉచిత వైద్య శిబిరం

గాంధారి ఆగష్టు 7(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని నౌసిరం తాండ గ్రామంలో గురువారం నాడు రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం ఆర్ బి ఎస్ కె ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో, డాక్టర్ మహమ్మద్ ఇస్తియానాథ్ మరియు అతని బృందం గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ ఎల్లేశం, ఆర్ బి ఎస్ కె బృందం, ఉత్నూర్ ఎం ల్ హెచ్ పి ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి కూలిన రెండు పెంకుటిన్లు



ఇందల్వాయి,మండల ప్రజా జ్యోతి ఇందల్వాయి మండలంలోని మేఘా నాయక్ తాండ, గ్రామపంచాయతీ పరిధిలో దేగావత్, శ్రీను నాయక్ యొక్క ఇల్లు ఈరోజు కురిసిన వర్షానికి కుప్పకూలినట్టు గ్రామస్తులు తెలిపారు అట్లాగే దేగావత్, దేవేందర్ మేఘ్య నాయక్ తండ లో ఇద్దరు ఇండ్లు పాత ఇండ్లు కాబట్టి ఈరోజు కురిసిన వర్షానికి, కుప్పకూలినట్టు గ్రామస్తులు తెలిపారు ఇంట్లో ఉన్న సామాగ్రి తో పాటు వస్తువులు నేలమట్టు అయ్యాయని గ్రామస్తులు తెలిపారు,వారు ఆ సమయానికి చేల్లో పనికి వెళ్లగా ప్రమాదం తప్పిందని, గ్రామస్తులు అన్నారు వీరిని దృష్టిలో ఉంచుకొని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయించాలని గ్రామస్తులు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు



## వృక్షబంధన్

సిరికొండ ఆగస్ట్ 7( ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో గల పి.యం. శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల %ద% కళాశాలలో, ఎకో క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నాడు వృక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, పాఠశాల ఆవరణలోని చెట్లకు విద్యార్థులు రాఖీలు కట్టి తమ ప్రేమను చాటారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ...చెట్లను రక్షించడం మనందరి బాధ్యత. వృక్షాలు మన భవిష్యత్ తరం కోసం ఇచ్చే గొప్ప బహుమతి. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టు నాటి పెంచాలని సూచించారు.వృక్షాలకు రాఖీ కట్టడం ద్వారా పిల్లల్లో పర్యావరణ పట్ల మమకారాన్ని పెంపొందించే ప్రయత్నమే ఈ కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎకో క్లబ్ సభ్యులకు ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీలోని సిఎం నివాసంలో సీఎంను మర్యాదపూర్వకంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,



ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం రోజు ఢిల్లీలోని సీఎం నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ రిజర్వేషన్ పై చర్చించడం జరిగింది.తరువాత అనంతరం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ (ఏఐసీసీ ) నూతనంగా నిర్మించిన ఇంద్ర భవనాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సందర్శించడం జరిగింది. ఇంద్ర భవనంలో కాసేపు పర్యటించి, భవనంలో ఉన్న ఆఫీసుల గురించి తెలుసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే వెంటా పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఐ సి డి ఎం ఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, నిజామా బాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.